## యెన్కెపల్లి లో అంబరాన్నంటిన
# సద్దుల బతుకమ్మ సంబురాలు



6లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 2, అక్టోబర్ 2025
www.prajajyothinews.com





# స్థానిక సమరంలో గులాబీ జెండా ఎగరాలి

- అత్యధిక స్థానాలను గెలిచి కేసీఆర్ కు బహుమతిగా ఇవ్వాలి
- బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని గ్రామాల్లో వివరించాలి
- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- ముడిమ్యాలలో చేవెళ్ల బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం

చేవెళ్ల అక్టోబర్ 01(ప్రజా జ్యోతి): స్థానిక సమరంలో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురవేసేలా బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం చేవెళ్ల మండల పరిధి ముడిమ్యాల గ్రామంలోని జీకేఆర్ వ్యవసాయ క్షేత్రంలో డిసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణా రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దొళ్ల ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గోనె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా కేసీఆర్‌ను ఓడగొట్టి తప్పు చేశామని బాధ పడుతున్నారని వాపోయారు. చేవెళ్లలో జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌ల స్థానాలను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఆ దిశగా నాయకులు, కార్యకర్తలు కృషి చేసి విజయం దిశగా ముందుకు సాగాలన్నారు. పార్టీ తరపున గ్రామాల్లో ఆశావహులు

వివరాలు 3లో..

## మల్లాపూర్ దసరా పండుగకు ముందు
# పరిసరాల పై నిర్లక్ష్యం

- రేపు మల్లాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా దసరా వేడుకలు
- బీజేపీ పార్టీ అధ్యక్షులు రాళ్ల గూడెం రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి



3 లో..

# స్థానిక సంస్థల ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలి

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 01(ప్రజా జ్యోతి): ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్ తో పాటు వార్డు మెంబర్ల ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాల



5 లో..

# నాపై చేసిన తప్పుడు ప్రచారాలు ముమ్మాటికి అవాస్తవం

## - ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 1(ప్రజా జ్యోతి )** కుతుబ్బుల్లాపూర్ నియోజకవర్గంజారీచేసినవారు: ఆరెకపూడి గాంధీ శాసనసభ్యులు %-% శేరిలింగంపల్లి నియోజకవర్గం విషయం: భూమి యాజమాన్యం సంబంధిత తప్పుడు ఆరోపణలపై స్పష్టీకరణ ఇటీవలి కాలంలో కొన్ని పత్రికలు మరియు ఎలక్ట్రానిక్ మీడియా నేను మరియు నా కుటుంబ సభ్యులు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నామని అసత్యవార్తలు ప్రచురించాయి. ఈ ఆరోపణలు పూర్తిగా అసత్యం, నిరాధారం మరియు రాజకీయ ప్రేరేపితమైనవి .ప్రజలకు వాస్తవాలను క్రింద వివరంగా తెలియజేస్తున్నాను: యాజమాన్య రికార్డులు:గాజులరామారం సర్వే నెంబర్ 307 (పార్ట్) కు సంబంధించిన భూమి, ల్యాండ్ రికార్డ్ చట్టం ప్రకారం మా అమ్మకందారు లకు "రిటైనబుల్ ల్యాండ్"గా వచ్చి యున్నది. దానిని కొనుగోలు చేయడం జరిగింది. 1991 నుండి రెవెన్యూ రికార్డులలో ఈ భూమి "పట్టా భూమి"గా చూపబడింది. చట్టబద్ధ కొనుగోలు (2006)మా కుటుంబ సభ్యులు ,మరి కొందరు కలసి 2006 సంవత్సరంలో, రాజకీయ జీవితం ప్రారంభించకముందే,1991 లో పట్టా భూమి రెవెన్యూ రికార్డుల ప్రకారం మ్యూటేషన్ అయిన సంబంధిత 11 ఎకరాల భూమి ని చట్టబద్ధంగా కొనుగోలు చేసాము. హైకోర్టు ప్రక్రియలు: 2008 లో, మా అమ్మకందారులలో ఒకరు ఏపీ ఎస్ ఎఫ్ సినుండి జోక్యం ఉంటుందనే వుద్దేశం తో హైకోర్టును ఆశ్రయించారు. - ఏపీ ఎస్ ఎఫ్ సి కౌంటర్ అఫిడవిట్ లో ఈ భూమి తమది కాదని, అలాగే తాము స్వాధీనం చేసుకోవాలన్న ఉద్దేశం లేనని స్పష్టంగా పేర్కొన్నారు. డిప్యూటీ కలెక్టర్ మరియు తహసీల్దార్ కూడా తమ కౌంటర్ అఫిడవిట్ లో ఈ భూమి ఏపీ ఎస్ ఎఫ్ సి పరిధిలోకి రాదని ధృవీకరించారు. మరో రిట్ పిటిషన్ లో, గౌరవనీయ హైకోర్టు ఈ భూములు "ఇనం భూములు కావు" అని తీర్పు చెప్పింది. అందువల్ల, ఈ భూమి ఏపీ ఎస్ఎస్సి భూమి కాదు, ఇనం భూమి కాదు, ప్రభుత్వ భూమి కూడా కాదు అని న్యాయపరంగా నిర్ధారించబడింది. హైడ్రా చట్టవిరుద్ధ చర్య 21.09.2025 న హైడ్రా అధికారులు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా, ఆదివారం రోజున, మా భూమిలోకి ప్రవేశించి ఫెన్సింగ్‌ను కూల్చివేశారు. మేము హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. దానిమీద వారు ప్రవేశం లేకుండా వుత్త రువులు యిచ్చి వున్నారు. ఈ విషయం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది. రాజకీయ ప్రేరేపిత పిటిషన్లు:కొంతమంది రాజకీయ సహచరులు తప్పుడు ఆరోపణలతో రిట్ పిటిషన్లు దాఖలు చేశారు. వాటిలో ఒకటి డిస్మిస్ (వెనక్కితీసుకోబడింది. )మరొకటి నా రిట్ పిటిషన్ తో కలిపి విన్నపం కొనసాగుతోంది. ఇప్పటి వరకు హైడ్రా గానీ, రాజకీయ సహచరులు గానీ ఎటువంటి కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయలేదు. సరైన ఆరోపణలు ఉంచిన వెంటనే, ఈ భూమి ప్రైవేట్ పట్టా భూమి అని నేను ఎటువంటి సందేహం లేకుండా నిరూపించగలను. మీడియా మిత్రులకు విజ్ఞప్తిప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు విజ్ఞప్తి ఏమనగా వాస్తవాలను పరిశీలించి, మీరు వాస్తవాలను ప్రచురించవల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. నిర్ధారణ లేని మరియు తప్పుడు వార్తలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తాయి. నా వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే ఏదైనా వార్తా కంటెంట్ చట్టపరమైన చర్యలకు లోబడి ఉంటుంది. అదేవిధంగా ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేస్తే న్యాయ పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాము.ు -ఆరెకపూడి గాంధీశాసనసభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం

# కార్మిక జనపక్ష నాయకుడు నేడు మన్నెబోయిన నర్సింలు యాదవ్ 50వ వర్ధంతి

## - మరవలేని మనిషి మన్నెబోయిన

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి)**: మన్నెబోయిన నరింహులు యాదవ్ ను తెలుగు జాతి మరవదని,స్వతంత్ర సమరానికి తన ఊపిరి తో ఉత్తేజం కలిగించిన జ్వాల మన్నెబోయిన నరింహులు యాదవ్ అని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణా యాదవ్ అన్నారు. బుధవారం నాడు మన్నెబోయిన నరింహులు యాదవ్ 50వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణా యాదవ్ మాట్లాడుతూ.. ఎప్పటికీ ఆరని అగ్నికణం,అగ్నిగుండం మన్నెబోయిన అని ఎం బి కృష్ణా యాదవ్ తడితరులు అభివర్ణించారు. కొడుకులు మాజీ టీఎన్జీవో రాష్ట్ర నాయకులు ఏం గోపాల్ యాదవ్. ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి ఎంబి విజయ కుమార్ యాదవ్. ఎన్నారై ఎం వెంకటేశ్వర్లు యాదవ్. టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మన్యబోయిన కృష్ణ యాదవ్,కూతుర్లు జి భారతి. మారం పుష్పలత,జై వసంత యాదవ్,మాజీ తెలంగాణ ఉమెన్ టీచర్ ఫెడరేషన్ నాయకురాలు ఏం రేణుక యాదవ్. ఎం ఉమా యాదవ్ హేమలత యాదవ్ ఏం అజయ్ కుమార్ యాదవ్ జ. ప్రేమ్ కుమార్ యాదవ్. ఏం సత్యనారాయణ యాదవ్ జ. అశోక్ బాబు యాదవ్,నిరంజన్ కుమార్



యాదవ్,కాశీ చంద్ర యాదవ్. నికేతన్ కుమార్ యాదవ్,సారిక యాదవ్ బాలసుబ్రమణ్య తేజ యాదవ్,ఎం.బి బాల హర్షిత,యాదవ్ మోరియా యాదవ్,ఇరాన్ యాదవ్,భార్గవ్ యాదవ్,మంజు, మౌనిక,కల్పన డాక్టర్ ప్రనిత యాదవ్ కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమాన్ని పాల్గొని మన్నెబోయిన నర్సింలు యాదవ్ సేవలను జీవితకాలం గుర్తుంచుకున్న విధంగా హైదరాబాద్ ప్రజలు మరి ముఖ్యంగా అడిగ్మెట్ ప్రజలు గుర్తుంచుకుంటారని తెలియజేశారు.

# దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హుడా ట్రేడ్ సెంటర్ లోని రామాలయంలో నిర్వహించిన చండీ హెూమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. అనంతరం బాపునగర్, గచ్చిబౌలి,పలు కాలనీల్లో ప్రతిష్టించిన టువంటి దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులందరు కార్పొరేటర్ ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... నవరాత్రులు శక్తీ స్వరూపిణి అమ్మవారిని ఆరాధించే పవిత్ర సమయమని అందులో భాగంగా వాడవాడలో జరిగే ఈ విధమైన కార్యక్రమాల ద్వారా భక్తుల బాధ్యతను, భక్తి భావాన్ని మరింత పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పురం విష్ణువర్ధన్ రెడ్డి, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, విజయ్ సింగ్, సుధాకర్ రెడ్డి, రవీందర్, సత్యనారాయణ, మహేష్ చారీ, ప్రభాకర్ రెడ్డి, శ్రీను, కృష్ణ, వంశీ యశ్వంత్, కార్తీక్ రెడ్డి, నితిన్, రమేష్, భక్తులు, ఆయా ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# షాబాద్ మండలం నరెడ్ల గూడలో ఘనంగా బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్కకృష్ణ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేపించి శాలువాతో సన్మానించిన షాబాద్ బీసీ సేన మండల అధ్యక్షులు దయాకర్ చారి,బీసీ సేన జిల్లా మీడియా అధ్యక్షులు గిరిబాబుషాబాద్ అక్టోబర్ 1(ప్రజా జ్యోతి) బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్కకృష్ణ జన్మదినం సందర్భంగా షాబాద్ మండలం నరెడ్లగూడ లోని తన ఫార్మ్ ల్యాండ్ దగ్గర జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో బీసీ సేన జిల్లా మీడియా అధ్యక్షులు గిరిబాబు షాబాద్ మండల అధ్యక్షులు దాయాకర్ చారి, యువజన అధ్యక్షులు బండ అజయ్, కార్యదర్శి, శివకుమార్, ఉపాధ్యక్షులు బాల్ రాజు, మన్మర్రి శ్రీశైలం, క్యామ నరాయణ, మాణిక్యం, మల్లేష్, శ్రీనివాస్ చారి,కడుమురు మాణిక్యం గౌడ్,మాధవ చారి, ప్రభాకర్ రెడ్డి,చెంద్రశేఖర్, విటలయ్య, యాదగిరి ఆంజనేయులు మహేందర్ వివిధ గ్రామాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు,

# పి జె ఆర్ స్టేడియంలో బతుకమ్మ సంబురాలు: వి పూజిత జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చందానగర్ డివిజన్ పరిధిలోని పి జె ఆర్ స్టేడియంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూజిత జగదీశ్వర్ గౌడ్ శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మ సంబరాలు పిజేఆర్ స్టేడియం లో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ మహిళలకు బతుకమ్మ ఒక పెద్ద పండుగ అని పొలాల్లో దొరికే అన్ని రకాల పువ్వులతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో బతుకమ్మను చెరువులో సాగనం పుతారు అని ఆయన అన్నారు. మన తెలుగు ఆడపడుచులు బతుకమ్మ పండుగను ప్రపంచానికే తెలియజేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత,ఫిషరీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్,సోషల్ మీడియా చైర్మన్ సమ రామ్మోహన్ రెడ్డి,కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్. మహిళలు, మహిళ సంఘాలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మహిళా సోదరీమణులు,నాయకులు,ప్రజలు భారీగా పాల్గొన్నారు..

# దేవి సంస్థ ఆధ్వర్యంలో 'ధడక్-2025' పేరుతో నవరాత్రి సంబరాలు



**హైదరాబాద్, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)** : భక్తి, సంస్కృతుల కలబోతగా అత్యంత నగరంలో ప్రతిష్టాత్మకంగా 'ధడక్-2025'ను దేవి సంస్థ చీఫ్ అడ్వైజర్ రాజు మాదిపాడిగె, గౌరవ ఛైర్‌పర్సన్ ప్రసన్న మాదిపాడిగె ఆధ్వర్యంలో మహిళా పారిశ్రామికవేత్తలు, సాంస్కృతిక ప్రతినిధుల బృందంతో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో శ్రీ మాతా దుర్గా పూజను వైభవోపేతంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమంగానే కాకుండా, సామాజిక స్ఫూర్తి, ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ కార్యక్రమంలో ఫౌండర్ ఛైర్‌పర్సన్ నీలిమ వేముల, కో-ఫౌండర్, వైస్ ఛైర్‌పర్సన్ కళ్యాణి గుడుగుంట్ల, కో-ఫౌండర్ పల్లవి నాగళ్ల, వైస్ ఛైర్‌పర్సన్ డా. కళ్యాణి గుడుగుంట్ల, వైస్ ప్రెసిడెంట్ డా. శ్రావంతి గుమ్మడి తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి కార్యదర్శి ఏలిమేటి అమరేందర్ రెడ్డి



**మహేశ్వరం, అక్టోబర్ 01,(ప్రజా జ్యోతి)** దసరా దుర్గా అమ్మవారి నవరాత్రుల సందర్భంగా మల్లాపూర్ లో అన్నదాన కార్యక్రమంలో కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు పిసిసి కార్యదర్శి ఏలిమేటి అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ బొర్ర జగన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పోరెడ్డి వెంకట్ రెడ్డి , వరికుప్పల వెంకటేష్, వంగేటి మధుసూదన్ రెడ్డి, గిరి నాయక్, సురేష్, వరికుప్పల టిల్లు అచన శ్రీనివాస్ పాల్గొన్నారు. బాలాపూర్ లోని దుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. క్యారగారి శివ, క్యారగారి శ్రీధర్, మహేష్ పాల్గొన్నారు. అనంతరం బడంగపేట్ లోని బాలాజీ నగర్ 31 వార్డు కుమ్మరివాడ లో దుర్గా అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సరికొండ రాజ్ కుమార్, ప్రశాంత్ కుమార్ శ్రీనివాస్, బాబు, రాజేష్, నల్లపూసల శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం సాయి నగర్ ఫేస్ 2 టు రేణుక ఎల్లమ్మ దుర్గామాత అసోసియేషన్ కమ్యూనిటీ అమ్మవారిని కూడా దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ స్టేట్ ప్రెసిడెంట్ జంగయ్య, భాను ప్రసాద్, రాజేష్ ఠాకూర్ , చందర్, రాజు, ఉమాజీ, మనోహర్, రాఘవేందర్, మనీష్, మహేందర్ ,ప్రశాంత్ గౌడ్ ,వేణు, ప్రవీణ్ భానుచందర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## హఫీజ్ పేట్ డివిజనులు బతుకమ్మ వేడుకలు: బోయిని మహేష్ యాదవ్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి):** హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హఫీజ్ పేట్, మాదినగూడ,గంగారాం,మియపూర్, ప్రగతి ఎనక్లేవ్,పరిసర ప్రాంతాల్లో



బతుకమ్మ సంబరాలు కనుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆడపడుచులతో కలసి బీజేపీ హఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టడ్ కార్పొరేటర్ బోయిని అ-నూష మహేష్ యాదవ్ బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దుష్ట శిక్షణ, శిష్టరక్షణ చేసి మనల్నందరినీ చల్లగా చూసే తల్లి, మనకు బతుకునిచ్చే తల్లి బతుకమ్మ. గడ్డి పోచను కూడా గౌరమ్మగా భావించి, గౌరవించే ఈ ఉదాత్తమైన పండుగ మన బతుకమ్మ. పూలను దైవంగా భావించే ప్రకృతి పండుగ మన బతుకమ్మ అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, నాయకులు,కాలనీ వాసులు మరియు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈనెల 15న తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం

### రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని కొండూరు గంగాధర్ పిలుపు

**హైదరాబాద్, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)** : తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గం సమావేశాన్ని అక్టోబర్ 15న హైదరాబాద్ లో ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక సర్క్యూలర్ ను విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులకు హైదరాబాద్ నగర శాఖ అధ్యక్ష, కార్యదర్శులకు, ప్రాజెక్టు సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు, కేంద్ర సంఘం కార్యవర్గ సభ్యులకు తగిన సర్క్యూలర్ ను జారీ చేశామన్నారు. ఈ ఏడాది మార్చి 31న సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ పదవి విరమణ చేయడంతో ఆ పోస్టు ఖాళీగా ఉందన్నారు. ఖాళీ అయిన పదవులను కొత్తగా ఏన్నుకోవడం కోసమే అందరి సమక్షంలో రాష్ట్ర సంఘం కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు, ప్రత్యేకంగా ఈ సర్క్యూలర్ జారీ చేసినట్లు తెలిపారు. త్వరలోనే ఈ సమావేశం నిర్వహించే వేదిక, స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేస్తామని తెలిపారు. అందరూ కలసి కట్టుగా స్పందించి అక్టోబర్ 15న ఉ. 10.30 గంటలకు రాష్ట్ర సంఘం కార్యవర్గ సమావేశానికి ప్రతీ ఒక్కరూ హాజరు కావాలన్నారు. మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు కొండూరు గంగాధర్ తెలిపారు.

# ఘనంగా దసరా దాండియా సంబరాలు రావణ దహన వేడుకలు

### -దాండియా సంబరాలు, రావణ దహన వేడుకలు కరపత్రాలు ఆవిష్కరించిన ఎం.కాంతిలాల్, బి.శివకుమార్ యాదవ్ తదితరులు



**హైదరాబాద్, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)** : జియాగూడ ధార్మిక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈనెల 2వ తేదీన దసరా దాండియా సంబరాలు, రావణ దహన వేడుకలు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ ఎం కాంతిలాల్, అధ్యక్షుడు బి. శివకుమార్ యాదవ్ పేర్కొన్నారు. జియాగూడ కేశవస్వామినగర్ కామధేను గోశాల వెనుక మూసీఒడ్డున గురువారం సాయంత్రం 7 గంటలకు వేడుకలు ప్రారంభమౌతాయన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ, శాస్త్రీయ నృత్యాలు, యోగా, సాహస విన్యాసాలు, రామాయణ పారాయణం తదితర అంశాలలో పోటీలు కూడా నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు ముఖ్యఅతిథులుగా విచ్చేయనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేతలు ఎమ్. సత్యనారాయణ, కిషన్రామ, జగన్నాథ్, శివాజీ, డివిజన్ అధ్యక్షుడు జగదీశాయాదవ్, రమేష్, రమేష్బాగే తదితరులు పాల్గొన్నారు. పురానాపూల్ గణేష్ ఘాట్ వద్ద కూడా గురువారం సాయంత్రం 6గంటలకు రావణ దహన వేడుకలు నిర్వహించనున్నట్లు సీమోల్లంఘన్ సమితి ప్రతినిధులు రాజేందర్ ప్రసాద్ జైస్వాల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జియాగూడ డోర్బస్తీలోని వీరైవ్ కక్కయ సమాజ్ వారు జియాగూడ నుంచి పురానాపూల్ వరకు ఛత్రపతి శివాజీ, మహారాణా ప్రతాప్, అల్లూరి సీతారామరాజు, భగత్సాంగ్, భరతమాత, దుర్గామాత తదితర వేషధారణలతో శోభాయాత్ర నిర్వహించనున్నారు.

# రాష్ట్ర అధ్యక్షురాలు కవిత కు శుభాకాంక్షలు తెలిపిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి

### - సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ



**మహేశ్వరం, అక్టోబర్ 01,(ప్రజా జ్యోతి)** కతార్, మాల్టా, లండన్ లో రంగుల పూలతో, తెలుగు పాటలతో, తెలంగాణ తల్లి ఆరాధనతో మెరిసిన బతుకమ్మ మహోత్సవాలు విజయవంతంగా సాంస్కృతిక యాత్రను పూర్తిచేసి తిరిగి వచ్చిన సందర్భంగా బుధవారం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ,కోల శ్రీనివాస్, ఉండెల బాబురావు,సభావట్ గణేష్ నాయక్ నగరంలోని తెలంగాణ జాగృతి ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ని కలసి పుష్పగుచ్చం ఇచ్చి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పాండురంగా రెడ్డి మాట్లాడుతూ కతార్,మాల్ట,లండన్ లలో బతుకమ్మ చుట్టూ గానం చేసిన ప్రతి స్వరం, ప్రతి నృత్యం మన తెలంగాణ ఆత్మను కవితక్కప్రపంచానికి పరిచయం చేసింది తెలంగాణ తల్లి తేజస్సును స్వదేశం,స్వరాష్ట్రలోనే కాకండా విదేశాలలో ఆవిష్కరించి తెలంగాణ ఆడబిడ్డల గణనీయమైన సంస్కృతిని ప్రంపంచాని తెలియజేసిన గణత కవితక్కదని పాండురంగా రెడ్డి అన్నార.

# స్థానిక సమరంలో గులాబీ జెండా ఎగరాలి

- అత్యధిక స్థానాలను గెలిచి కేసిఆర్ కు బహుమతిగా ఇవ్వాలి
- బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని గ్రామాల్లో వివరించాలి
- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి
- ముడిమ్యాలలో చేవెళ్ల బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం



**చేవెళ్ల అక్టోబర్ 01(ప్రజా జ్యోతి):** స్థానిక సమరంలో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురవేసేలా బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం చేవెళ్ల మండల పరిధి ముడిమ్యాల గ్రామంలోని జీకేఆర్ వ్యవసాయ క్షేత్రంలో డిసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణా రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దొళ్ల ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గోనె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా కేసీఆర్‌ను ఓడగొట్టి తప్పు చేశామని బాధ పడుతున్నారని వాపోయారు. చేవెళ్లలో జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌ల స్థానాలను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఆ దిశగా నాయకులు, కార్యకర్తలు కృషి చేసి విజయం దిశగా ముందుకు సాగాలన్నారు. పార్టీ తరఫున గ్రామాల్లో ఆశావహులు ఎక్కువగా ఉంటే కూర్చొని మాట్లాడుకోవాలని సూచించారు. రిజర్వేషన్ తమకు అనుకూలంగా రాలేదని నిరుత్సాహ పడొద్దని.. వచ్చిన వారి కోసం కష్టపడి పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేసి ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ఎద్దేవా చేశారు. 22 నెలల పాలనలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాల్సిన బాకీకి సంబంధించిన కార్డులను సబితారెడ్డి చూపుతూ.. కార్యకర్తలు ఈ కార్డును బ్రహ్మాస్త్రంగా వాడాలని సూచించారు. మహిళలను రూ. 2500 హామీ, వృద్ధులకు రూ. 4000 పింఛన్, దివ్యాంగులను రూ. 6 వేల పింఛన్, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్‌కు తులం బంగారం, రైతు బరోసా 4 ఎకరాల రైతులకు రైతు భరోసా సాయం, నిరుద్యోగ బృతి, రెండు లక్షల ఉద్యోగాలు, విద్యార్థినులకు స్కూటీ, విద్యా బరోసా కార్డు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు బాకీ ఉందని తెలిపారు. అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు గెలిచి మాజీ సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని సూచించారు. త్వరలో అధిష్టానంతో మాట్లాడి నియోజకవర్గానికి బీఆర్ఎస్ పార్టీకి ఇన్‌చార్జిని పెడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కనీస వేతనాల సలహామండలి మాజీ చైర్మన్ నారాయణ, బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి దేశమొల్ల ఆంజనేయులు, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి, ముడిమ్యాల్ మాజీ సర్పంచ్ శేరి స్వర్ణలత దర్శన్, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు శివారెడ్డి, సీనియర్ నాయకులు పట్లోళ్ల హన్మంత్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శశిపాల్, దశరత్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు తోట శేఖర్, విగ్నేష్ గౌడ్, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కెప్టెన్ అంజన్ గౌడ్, శేరి రాజు, శేరి శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, ఆంజనేయ గౌడ్, ఊరడి రాములు, మాజీ ఎంపిటిసి సత్యనారాయణ చారి, ఎల్లన్న, వెంకటేష్, చేవెళ్ల గ్రామ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, దండు సత్యం, జంగయ్య, ప్రభాకర్ రెడ్డి, గోనె రాఘవేందర్ రెడ్డి, ఊరడి రాంప్రసాద్, మైనార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ గని, మహేందర్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్, రాజ్ కుమార్ గౌడ్, కావలి శేఖర్, కావలి సుదర్శన్, మాజీ ఉప సర్పంచ్‌లు కసిరే వెంకటేశ్, స్వర్ణలత భాస్కర్, విట్టలయ్య, వాజిద్ నియోజకవర్గ హరితసేన ఇన్‌చార్జి పూలపల్లి పృథ్వీరాజ్, ఆసిఫ్, భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బి. రామస్వామి, వీరాంజనేయులు, నవీన్, రాజు, ఉపేందర్ రెడ్డి, సీహెచ్. రాము,ఎల్లయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మల్లాపూర్ దసరా పండుగకు ముందు పరిసరాలపై నిర్లక్ష్యం

**- రేపు మల్లాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా దసరా వేడుకలు**

**- బీజేపీ పార్టీ అధ్యక్షులు రాళ్ల గూడెం రాళ్ల గూడెంరామకృష్ణారెడ్డి**





**మహేశ్వరం, అక్టోబర్ 01,(ప్రజా జ్యోతి)** మల్లాపూర్ దసరా పండుగకు ముందు పరిసరాల పై నిర్లక్ష్యం చేశారని బీజేపీ పార్టీ అధ్యక్షులు రాళ్ల గూడెం రాళ్ల గూడెంరామకృష్ణారెడ్డి అన్నారు. రేపు మల్లాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో ఎంతో అంగరంగ వైభవంగా దసరా పండుగ జరుపుకునే సమయం ఆసన్నమైందని అన్నారు. అయితే, పాఠశాల పరిసర ప్రాంతాలు దుర్వాసనతో నిండిన కుళ్ళిపోయిన పదార్థాలతో భరితమై ఉండటం, భక్తులు మరియు పండుగలో పాల్గొనేవారికి తీవ్ర అసౌకర్యాన్ని కలుగుతుందని అన్నారు. వీటిపై కార్పొరేషన్ అధికారులు ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం ఆగ్రహకరంగా ఉంది. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్ల గూడెం రాళ్ల గూడెంరామకృష్ణారెడ్డి తీవ్రంగా ఖండిస్తూ, వెంటనే సంబంధిత అధికారులు పరిసరాలను శుభ్రం చేసి భక్తుల సౌకర్యం కల్పించాల్సిందని డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో వరికుప్పల కిరణ్ రాజ్ పవన్ పటేల్ నవారు రోహిత్ రెడ్డి వినోద్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామంలో పేద ప్రజలకు నిత్యం అండగా ఉంటా

**- బీజేవైఎం రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ ఊటు మహేందర్**




**మహేశ్వరం, అక్టోబర్ 01,(ప్రజా జ్యోతి)** ముచ్చర్ల గ్రామపంచాయతీ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని బీజేవైఎం రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ ఊటు మహేందర్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం ముచ్చర్ల గ్రామస్తుడు నిరుపేద కమ్మరి వెంకటేష్, ఊటు మహేందర్ నీ కలిసి తన ఆర్థిక సమస్యను తెలియజేశారు. సొంత ఇంటి నిర్మాణానికి అవసరమైన 50 బస్తాల సిమెంట్ 20,000 వేల రూపాయాలతో ఇప్పించారు. ప్రస్తుతం నడుస్తున్న ఇంటి నిర్మాణానికి మరియు కొన్ని రోజుల్లో వేసె ఇంటి స్లాబ్ కి సహాయం చేశారు. ఈ సందర్భంగా ఊటు మహేందర్ మాట్లాడుతూ ముచ్చర్ల (ఉట్లపల్లి) గ్రామపంచాయతీ ప్రజలకు యువతకు విద్యార్థులకు అందుబాటులో ఉంటానని పేద ప్రజలకు ఏ అవసరం వచ్చిన తాను ముందుంటానని 16 సంవత్సరాలుగా ముచ్చర్ల గ్రామ పంచాయతీకి గ్రామంలో దేవాలయాలు పాఠశాలలు పేద ప్రజలకు కావలసిన ఆర్థికమైన విషయాలు అనేక పనులు తన వంతు కృషి చేస్తున్నా అని ఏ అవసరం ఎవరికి వచ్చినా తన ముందుంటానని ముచ్చర్ల గ్రామపంచాయతీ అభివృద్ధి తను ఆశయమని తెలియజేశారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం



**సికింద్రాబాద్ అక్టోబర్ 1(ప్రజా జ్యోతి)** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం రాష్ట్రంలోని పేదల పాలిట వరం లాంటి పథకం అని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. వైద్య ఖర్చులకోసం ప్రభుత్వం ద్వారా మంజూరైన 7. 5లక్షల రూపాయల ఎల్ఓసి లను పికెట్ లోని క్యాంపు కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు బుధవారం అందజేశారు. నియోజకవర్గంలోని మారేడ్ పల్లికి చెందిన పూజారి కార్తికేయకు 6లక్షలు, పికెట్ రాంనగర్ కు చెందిన దేవరాజన్ కృష్ణవేణికి 1. 5లక్షల రూపాయల ఎల్ ఓ సి లను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా వైద్య ఖర్చులకోసం నిమ్స్ ఆసుపత్రికి ఎల్ ఓ సి లు అందజేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలు వైద్య సహాయ అవసరాల కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. కార్తికేయ, కృష్ణవేణి లు త్వరగా కోలుకుని ఆరోగ్యకరమైన జీవనం కొనసాగించాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## విజయానికి చిహ్నంగా దసరా..పండుగ

**శుభాకాంక్షలు తెలిపిన జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య గౌడ్**



**శామీర్ పేట్, అక్టోబర్ 01,(ప్రజాజ్యోతి)** దసరా పండుగ సందర్భంగా జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య గౌడ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉన్నదని చెప్పారు. విజయానికి చిహ్నంగా దసరా పండుగను జరుపుకుంటారని తెలిపారు. దసరా రోజున కుటుంబంలోని సభ్యులందరూ ఒకే చోట గుమికూడి సామూహికంగా సంబురాలు జరుపుకోవడం, సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలాయ్ బలాయ్ తీసుకోవడం... పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం, శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమని అన్నారు. ప్రజలు నిత్య విజయాలు కలిగేలా దుర్గామాత కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలను ప్రసాదించాలని సీఐ గోపగాని గురువయ్య గౌడ్ దుర్గామాతను ప్రార్థించారు.

# జిల్లా వైద్యాధికారిగా లలితా దేవి బాధ్యతల స్వీకరణ

**- స్వాగతం పలికిన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది**



**చేవెళ్ల అక్టోబర్01(ప్రజా జ్యోతి):** రంగారెడ్డి జిల్లా వైద్యాధికారిగా డాక్టర్ కె. లలితాదేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. డీఎంహెచ్వో కార్యాలయంలో ఆమెకు ఏవో మహమ్మద్ శఫియోద్దీన్ తో పాటు వైద్య సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆమె జిల్లా వైద్య సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సకాలంలో విధులకు హాజరై తమ బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో పనిచేస్తున్న ప్రోగ్రామ్ అధికారుల ద్వారా జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిరోధక టీకాల నిర్వహణ, సరఫరా విధానం గురించి తెలుసుకున్నారు. ఉద్యోగ సిబ్బంది విధుల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలని, చేసే పనిలో మంచి పనితీరు కనబరచాలని కోరారు. జిల్లాలో ఆరోగ్య సేవలను మరింత విస్తృతపర్చాలని తెలిపారు. స్థానిక సంస్థలతో సమన్వయం చేసుకొని పరిసరాల పారిశుద్ధం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. డెంగీ, మలేరియా, చికున్‌గున్య వంటి వ్యాధులు రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీవో ఎన్ హెచ్ ఎం అక్రమ్, ఎన్ హెచ్ ఎం ఏఈవో నాగరాజు, సూపరిండెంట్ ఈశ్వర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయదశమి ప్రతీ కుటుంబంలో ఆనందోత్సవాలు నింపాలి



**సికింద్రాబాద్ అక్టోబర్ 1(ప్రజా జ్యోతి)** విజయదశమి పండుగ ప్రతి ఒక్క కుటుంబంలో ఆనంద ఉత్సవాలు స్థానిక పలు ఆలయాల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ప్రత్యేక పూజలు చేశారు. విజయదశమి నవరాత్రులు పురస్కరించుకుని బాలంరాయి ఎంఈఎస్ క్వార్టర్స్ లోని శ్రీ కాళీ దుర్గా దేవి ఆలయంలో, బోయినపల్లి బాపూజీనగర్ లోని ముత్యాలమ్మ ఆలయంలో జరిగిన చండి యాగంలో, మోర్ గల్లీలోని కాళీ అమ్మవారి ఆలయంలో జరిగిన పూజ కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై బుదవారం ప్రత్యేకపూజలు చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రతి ఒక్కరి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆనందోత్సవాలు నింపాలని పూజలు చేసినట్లు తెలిపారు. దసరా పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దుర్గయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

## మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి



**మోమిన్ పేట్ అక్టోబర్ 1 ప్రజాజ్యోతి** నేడు గ్రామీణ ప్రాంత ప్రజలకు విజయదశమి పండుగను శాంతియుతంగా కలిసి మెలిసి ఐక్యత భావంతో చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి తెలిపారు బుధవారం ఆయన మాట్లాడుతూ నేడు గ్రామీణ ప్రాంత ప్రజలు విజయదశమిని పురస్కరించుకొని అందరు కలిసి మెలిసి ఐక్యత భావంతో మెలగాలని అన్నారు జమ్మి చెట్టుకు నూతన బట్టల అలంకరించుకొని పూజ చేసుకుని మొదట దేవాలయాలలో పెట్టి నమస్కారం చేయాలి తల్లిదండ్రులకు అక్కాచెల్లెళ్లకు అన్నా వదినలకు బావలకు అవ్వ తాతలకు జంబి వృక్షము పెట్టి పెద్ద వాళ్ళ ఆశీస్సులు పొందాలని అన్నారు స్నేహితులతోని కలిసి శుభాకాంక్షలు తెలపాలని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు ఆనందం నందు తదితరులు పాల్గొన్నారు

# బాజాప ఎస్టీ మోర్స ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



**కోడంగల్ అక్టోబర్ 01 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ మండలము పోచమ్మ కుంట తండాలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బిజెపి మండల ఎస్ టి మోర్చా అధ్యక్షుడు చందర్ నాయక్, మోర్చ సభ్యులతో కలసి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులకు గ్రామ ప్రజలకు అన్నప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో గణేష్ నాయక్ , సంతోష్ నాయక్ , రాము నాయక్ , సునీల్ , రామదాస్, గోపి నాయక్ , మరియు పోచమ్మ కుంట తండా గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు .

## అనంతపద్మనాభుడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్





**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 01(ప్రజా జ్యోతి):** అనంత పద్మనాభ స్వామి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం డాక్టర్ సబిత మెతుకు ఆనంద్ దంపతులు దసరా బ్రహ్మోత్సవాల్లో భాగంగా వికారాబాద్ పట్టణం, ఆలంపల్లి లోని అనంతపద్మనాభ స్వామి ఆలయంలో నిర్వహించిన స్వామి వారి ప్రత్యేక పూజ, మంగళహారతి, పెరుగు బసంతం వేడుకల్లో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలు అన్ని కష్టాల నుండి బయటపడి, ఆరోగ్యం, సంపద, ఆనందం మరియు శాంతి లభించేల చూడాలని ఆ పద్మనాభుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనంత్ రెడ్డి, మేక చంద్రశేఖర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విజయకుమార్, మంచన్నపల్లి సురేష్, దేవదాసు, గయాజ్, అనిల్, బుచ్చిబాబు గౌడ్, రమేష్ గౌడ్, గోపి, భక్తులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలి

## - జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రతీక్ జైన్




**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 01(ప్రజా జ్యోతి):** ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్ తో పాటు వార్డు మెంబర్ల ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ప్రతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బందితో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, (ఎన్నికల నియమావళి)ని పాటిస్తూ ఎన్నికలు సజావుగా నిర్వహిం చేందుకు సహకరించాలన్నారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించి తీసుకోవలసిన చర్యలు, నామినేషన్ల ప్రక్రియ, స్క్రూటీని, ఖర్చుల వివరాలు, ఎన్నికలు నిబంధనలు తదితర అంశాలపై రాజకీయ పార్టీలవారికీ కలెక్టర్ వివరించారు. మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ డి ఇ ఓ, బ్యాలెట్ బాక్స్ మేనేజ్మెంట్ డి పి ఓ,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి మండలానికి అధికారులను నియమించడం జరిగిందని , ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్ ఎస్ టి,వీడియో వింగ్, తదితర ఎన్నికల నిర్వహణ కమిటీలకు ప్రత్యేక అధికారులను నియమించి ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కల్లెక్ట్రేట్ కార్యాలయము లో ఎన్నికల సందర్బంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని , ఫోన్ నెంబరు 08416-235291 కు సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) సుధీర్, (రెవెన్యూ) లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి ,డి పి ఓ జయసుధ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విదేశీ విద్య ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

## - జిల్లా షెడ్యూల్డ్ కూలాల అభివృద్ధి అధికారి పి. కమలాకర్ రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 01(ప్రజా జ్యోతి):** అంబేద్కర్ ఓవర్సీస్ విదేశీ విధ్యా నిధి పథకం క్రింద 2025 -26 సంవత్సరంనకు వికారాబాద్ జిల్లాలో అర్హులైన ఎస్సి అభ్యర్థులు యూ. ఎస్. ఏ, యూకే, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మని , న్యూజిలాండ్, జపాన్, ఫ్రాన్స్, సౌత్ కొరియా దేశాలలో విదేశీ విద్యనభ్యసించాలనుకునే వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేస్తుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పి. కమలాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు నవంబర్ 11-2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు పాటించాల్సిన మార్గదర్శకాలు తెలంగాణ రాష్ట్ర వికారాబాద్ జిల్లాకు చెందినా వారై ఉండాలి, డిగ్రీ లో 60 శాతానికి పైగా మార్కులు సాదించి ఉండాలి. విదేశాలలో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయంలో దరఖాస్తు చేసుకొని ఐ-20 పొంది ఉండాలని తెలిపారు. జీఆర్ఈ, టోఫెల్, ఐఈఎల్ టీఎస్, కోర్స్ ల్లో అర్హత సాధించి ఉండాలి. అభ్యర్థులు వార్షిక ఆదాయం రూ. 5 లక్షలకు మించకుండా ఉండి. మీ-సేవా ద్వారా కులము, ఆదాయ ధృవీకరణ సర్టిఫికెట్స్ పొంది ఉండాలన్నారు. పాస్ పోర్ట్ ఆదార్ కార్డుతో ఏదైన జాతీయ బ్యాంకులో ఖాతా కలిగి ఉండాలి. పూర్తి వివరాలకొరకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం రూమ్ నెంబర్ ఎఫ్10 నందు వివరాలకు 9573859268 సంప్రదించాలని తెలిపారు.

# గ్రూప్ 2 లో ఏఎస్ఓ గా ఎన్నికయిన వార్ల సుష్మ.



**పరిగి, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 పోటీ పరీక్షలో వికారాబాద్ జిల్లా దోమ మండలంలోని మారుమూల గ్రామమైన భట్లచందారం లో జన్మించి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన వార్ల వెంకటయ్య, యశోద కుమార్తె వార్ల సుష్మ అత్యుత్తమ ప్రతిభ కనబరచి తెలంగాణ సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఏఎస్ఓ) ఉద్యోగమునకు ఎంపికయ్యారు. వార్ల సుష్మ వెనుకబడిన తరగతులకు చెందిన ముదిరాజ్ కుటుంబములో జన్మించి ప్రాథమిక విద్యాభ్యాసము పరిగి పట్టణములోని సెయింట్ గోన్సాలో స్కూలులో పూర్తిచేసి హై స్కూలు మరియు ఇంటర్ విద్య మేడ్చల్ జిల్లాలో పూర్తిచేసినది చదువులో అతి ఉత్తమమైన ప్రతిభ కలిగి చురుకుగా ఉండి ఉస్మానియా యూనివర్సిటీలో బీటెక్ పూర్తి చేశారు. బీటెక్ తరువాత సాఫ్ట్వేర్ ఉద్యోగములకు ఆసక్తి కనబరచకుండా ప్రభుత్వ ఉద్యోగం చేయాలనే దృఢ సంకల్పంతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్ 4 గ్రూప్ 3 గ్రూప్ 2 పోటీ పరీక్షల్లో అత్యుత్తమమైన ర్యాంకులు, గ్రూప్ 2లో మహిళా విభాగములో జోనల్ స్థాయిలో 3వ ర్యాంకు రాష్ట్రస్థాయిలో 321 ర్యాంక్ సాధించింది, గ్రూప్ 3లో 51 వ ర్యాంకు , గ్రూప్ 4 పరీక్షలో 221 ర్యాంకు సాధించి ప్రస్తుతము నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో వార్డ్ ఆఫీసరుగా విధులు నిర్వహిస్తున్నారు. గత వారం విడుదలైన గ్రూప్ 2 పరీక్షలో రాష్ట్ర సచివాలయంలో ఏఎస్ఓ గా నియామకము పొంది అందరూ ఆశ్చర్యపడేలా మొదటి ప్రయత్నంలోనే మూడు ఉద్యోగా లకు నియామకము గావింపబ డినందున అందరూ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు కృతాభివందనాలు తెలియజేసినారు. వార్ల సుష్మ మాట్లాడుతూ తన ప్రధాన లక్ష్యం సివిల్ సర్వీసెస్ సాధించడమే అని అన్నారు. సివిల్ సర్వీసెస్ సాధించి దేశ సేవకు అంకితం అవుతానని చెప్పినారు తన విజయానికి ప్రోత్సహించిన తల్లిదండ్రులు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతాభివందనములు తెలిపారు. అదేవిధంగా పలువురు ప్రముఖులు సుష్మ యొక్క ప్రతిభను కొనియాడుతూ అభినందనలు తెలియజేసినారు.

# గ్రామ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు,

**ధారూర్ అక్టోబర్ 01(ప్రజా జ్యోతి)** గ్రామ ప్రజలందరికి విజయదశమి శుభాకాంక్షలు మాజీ డైరెక్టర్ తంగేడుపల్లి లక్ష్మప్ప తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ప్రతి పనిలోను సంపూర్ణ విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, బంధుమిత్రులు,కుటుంబ సభ్యులతో కలిసి విజయదశమి పర్వదినం సందర్భంగా ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని కోరుతూ అందరికి శుభాకాంక్షలు తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయ మాటలు ప్రజలు నమ్మొద్దు,

- ప్రజలకు మేలు చేసే విధంగా పాలకుడు ఉండాలి,
- అందరికి విజయ దశమి శుభాకాంక్షలు,
- బీజేపీ పార్టీ గ్రామ అధ్యక్షులు వడ్ల వెంకటేశం చారి,



**ధారూర్ అక్టోబర్ 01(ప్రజా జ్యోతి)** ఎంపీటీసీ. సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో మండల పరిధిలోని మోమిన్ కలాన్ గ్రామంలో గ్రామానికి బీసీ రిజర్వేషన్ రావడం బీసీలకు మంచి అవకాశం వచ్చిందని యువ నాయకులు ముందుకొచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేసే విధంగా గ్రామాన్ని అభివృద్ధి చేసే నాయకుని గెలిపించు కోవాలని బీజేపీ పార్టీ అధ్యక్షులు వడ్ల వెంకటేశం చారి,అన్నారు. గ్రామం కోసం పని చేసి ప్రజలకు మేలు చేసే విధంగా పాలకుడు ఉండాలని ఎప్పుడూ ప్రజల కోసమే పని చేయాలని కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయ మాటలు ప్రభుత్వం చేసే పథకాలు ఏమీ లేవు వాళ్ళు చెప్పే మాటలను ప్రజలు నమ్మొద్దు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ని నమ్మి ప్రజలు మోసపోయారని ఇక నుంచి కాంగ్రెస్ మాటలు ఎవరు నమ్మొద్దు నమ్మి ఓటేస్తే రైతుల కు సరైన సమయంలో యూరియా అందించక ఏ విధంగా ఇబ్బంది పెట్టిందో ప్రజలకు అర్థం అయిందని అలాంటి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే జరగబోయేది కూడా అదే కాబట్టి మనం వేసే ముందు ఆలోచన చేసుకోవాలని ఒక్కసారి ఓటు వేస్తె ఐదు సంవత్సరాలు ఇబ్బందులు పడ్డాతమని మంచి నాయకుని గెలిపించుకోవాలని కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి నమ్మి ప్రజలు చాలా మోసపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బతకమ్మ చీరలు దసరా పండగ కు ఇస్తామని చెప్పి ఇందిరమ్మ పేరు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి తెలంగాణ ప్రజలు ఎవరు గుర్తుకులేరా...?తెలంగాణ బతుకమ్మ చీరలు ఎక్కడ పంపిణీ చేసావ్ ఎన్ని చీరలు ఇచ్చావ్ అని అన్నారు. తెలంగాణ ఆడపడుచులు అందరికీ చీరలు ఇస్తామని చెప్పాడు మర్చిపోయాడని దసరా పండుగ తర్వాత ఇస్తామని అనడం మంచి పద్ధతి కాదని ప్రజలు ఇప్పటికైనా పాలకులను నమ్మి నమ్మొద్దని నమ్మి మోసపోవొదని జరగబోయే ఎంపీటీసీ,ఎన్నికలలో సరైన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. సర్పంచ్ గా మంచి నాయకుని గెలిపించుకుంటే ఊరు బాగుంటుంది ప్రజలు బాగుంటారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాలలో అభివృధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు గా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల ఇప్పటివరకు అభివృధికి నోచుకోలేవని అన్నారు. గ్రామ ప్రజలందరికీ అక్కాచెల్లెళ్లకు అన్నదమ్ములకు మీడియా మిత్రులకు అందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# దుర్గామాత దీవెనలతో ప్రజలందరూ చల్లగాఉండాలి

- మాజీ ఎంపిటిసి రేఖ పవన్ఠాకూర్



**బషీరాబాద్ అక్టోబర్ 01 ప్రజా జ్యోతి** దుర్గా మాత దీవెనలతో ప్రజలందరూ చల్లగా ఉండాలని మాజీ ఎంపీటీసీ రేఖ పవన్ ఠాకూర్ అన్నారు. బషీరాబాద్ మండల కేంద్రంలో బుధవారంరోజు మాజీ ఎంపిటిసి రేఖ పవన్ ఠాకూర్ నివాసం నందు దేవీ నవరాత్రి పూజలు తొమ్మిది రోజులు దుర్గ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 9మంది చిన్నారులకు అన్నదానకార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంలో మాజీ ఎంపీటీసీ రేఖ పవన్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఉండాలని వారు కోరారు. చెడుపై మంచి సాధించి విజయాలకు ప్రత్యేకంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఏఎంసీ చైర్మన్ అంబయ్య గౌడ్

**కొడంగల్ అక్టోబర్ 01 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్నం అంబయ్య గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల ప్రజలకు రైతులకు విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ మండల ప్రజలు రైతులు సుఖసంతోషాలతో , ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. విజయదశమి పర్వదినం పురస్కరించుకొని ముఖ్యమంత్రి ఏ ముల రేవంత్ రెడ్డి కోడంగల్ విచ్చేయుచున్న శుభ సందర్భంలో ముఖ్యమంత్రికి విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మైనారిటీ సేల్ అధ్యక్షులు మహ్మద్ సలవ్ ద్దీన్,



**ధారూర్ అక్టోబర్ 01(ప్రజా జ్యోతి)** ప్రజలందరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి నియోజకవర్గం పాతే నగర్ మైనార్టీ సేల్ అధ్యక్షులు మహ్మద్ సలవ్ ద్దీన్. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ప్రతి పనిలోను సంపూర్ణ విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ,బంధుమిత్రులు, కుటుంబ సభ్యులతో కలిసి విజయదశమి పర్వదినం సందర్భంగా ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని కోరుతూ అందరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

# యెన్కెపల్లి లో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబురాలు





**మొయినాబాద్బీ అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి )**సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ వేడుకల్లో చివరి రోజు జరిగే సద్దుల బతుకమ్మ సంబురాలు మొయినాబాద్ మున్సిపాలిటీ యెన్కెపల్లి వార్డులో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు,ఎంగిలిపూల బతుకమ్మతో అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన బతుకమ్మ వేడుకలను మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో జరుపుకున్న ఆడపడుచులు తొమ్మిదో రోజ సద్దులబతుకమ్మతో ముగిసాయి. ఈ సందర్భంగా మహిళలు కొత్త దుస్తులు ధరించి సాంప్రదాయ దుస్తులతో తీరొక్క పువ్వులతో బతుకమ్మని పేర్చి ఆలయాలు, ప్రధాన కూడళ్ల సమీపంలో ఒకచోట ఏర్పాటు చేసి చుట్టూ తిరుగుతూ పాటలు పాడారు. అనంతరం సమీప మల కుంట చెరువు లో బతుకమ్మలను నిమజ్జనం చేసి ప్రసాద వితరణ చేశారు. యెన్కెపల్లి మహిళా ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. తొమ్మిది రోజుల పాటు ఇక్కడ ప్రతిరోజు మహిళలు ఆనందోత్సాహాలతో బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. చివరి రోజు కాలనీ మహిళలు సద్దుల బతుకమ్మలతో తరలి వచ్చి ఆటపాటలతో వేడుకలు జరుపుతున్నారు. ఈ



కార్యక్రమంలో గ్రామ యువతులు ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

# అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు



**యాలాల్ అక్టోబర్ 1 ప్రజా జ్యోతి** యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి (01 అక్టోబర్) అర్ధరాత్రి సమయంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా బెన్నూరు గ్రామం నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారనే సమాచారంతో యాలాల్ పోలీస్ సిబ్బంది వెళ్లి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను టీఎస్34 టిబి 2761టీఎస్ %ఝా% టిఆర్ 2171 రెండు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ విట్టల్ రెడ్డి తెలిపారు,ఎస్ఐ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపైన కేసు నమోదు తెలిపారు